
మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 199 07 ఆదివారం, జనవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

# మూసీపరివాహకంలో మెట్రో అభివృద్ధి



**నగరం నాలుగు వైపులా డంపింగ్ యార్డు**

**ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు లేకుండా చర్యలు**

**అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్,జనవరి6(మరో ఉదయం):

మిగతా 2 లో

# రేవంత్ రెడ్డి నివాసానికి షర్మిల...

**అట్లూరి ప్రియతో షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహం**

**ఈ నెల 18న నిశ్చితార్థం... ఫిబ్రవరి 17న వివాహం**

**రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పెళ్లి పత్రికను అందించిన షర్మిల**

జనవరి6(మరో ఉదయం)

ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి... తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసిన షర్మిల... తన తనయుడు రాజారెడ్డి ఎంగేజ్‌మెంట్, వివాహానికి ఆహ్వా నించారు. ఈ మేరకు ఆమె పెళ్లి పత్రికను ముఖ్య మంత్రికి అందించారు. ఈ నెల 18న అట్లూరి ప్రియతో షర్మిల తనయుడి నిశ్చితార్థం... ఫిబ్రవరి 17వ తేదీన వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో షర్మిల పలువురికి వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి ఆహ్వాన పత్రికను ఉంచి.. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పత్రికను అందించారు.


# న్యాయం జరిగే వరకు రాహుల్ యాత్ర

**14 నుంచి 66 రోజుల పాటు న్యాయ్ యాత్ర**

**భారత్ జోడో న్యాయ్ యాత్ర లోగో విడుదల**

**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ,జనవరి6(మరో ఉదయం):



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 14న ప్రారంభించనున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర లోగోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఈ యాత్ర 'న్యాయం జరిగే వరకు' అన్నారు. పార్లమెంట్‌లో సమస్యలు లేవనెత్తేందుకు ప్రభుత్వం అనుమతించట్లేదని, అందుకే తాము ఈ న్యాయ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మణిపుర్‌లో ఇటీవల ఎన్నో దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. వాటిపై ప్రధాని మోదీ అనేక చోట్ల ప్రసంగాలిచ్చారు కానీ.. ఆ రాష్ట్రానికి మాత్రం వెళ్లలేదన్నారు. దీనిపై మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే తొలిసారి 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని, అందుకే తమ గళాన్ని వినిపించేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని చెప్పారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో జనవరి 14న ప్రారంభమయ్యే 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' మార్చి 30న ముగుస్తుందని ఖర్గే చెప్పారు. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుందన్నారు.

# పవన్ కల్యాణ్ కు గౌరవ డాక్టరేట్ ప్రకటించిన వేల్స్ యూనివర్సిటీ...

# సున్నితంగా తిరస్కరించిన జనసేనాని!



**పవన్ కల్యాణ్ సామాజిక సేవలను గుర్తించిన వేల్స్ యూనివర్సిటీ**

**జనవరిలో 14వ స్నాతకోత్సవానికి రావాలంటూ పవన్ కు ఆహ్వానం**

**చెన్నైకి చెందిన వేల్స్ వర్సిటీ ఆహ్వానాన్ని తిరస్కరించిన పవన్**

**తనకంటే గొప్పవాళ్లు ఉన్నారని, వారికి డాక్టరేట్ ఇవ్వాలని సూచన**

జనసేనాని పవన్ కల్యాణ్ కు తమిళనాడుకు చెందిన వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. గతంలో పవన్ చేసిన సామాజిక సేవలకు గాను ఈ డాక్టరేట్ ఇస్తున్నట్టు చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీ తెలిపింది. ఈ నెలలో జరిగే తమ 14వ స్నాతకోత్సవానికి హాజరై, డాక్టరేట్ అందుకోవాలని వర్సిటీ వర్గాలు పవన్ కల్యాణ్ ను ఆహ్వానించాయి. అయితే, వేల్స్ యూనివర్సిటీ ఆహ్వానాన్ని పవన్ కల్యాణ్ సున్నితంగా తిరస్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించడం సంతోషం కలిగించే అంశమే అయినా, తనకంటే గొప్పవారు చాలామంది ఉన్నారని, అలాంటివాళ్లను గుర్తించి వారికి డాక్టరేట్ ఇవ్వడం సబబుగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ వేల్స్ యూనివర్సిటీ యాజమాన్యానికి లేఖ రాశారు. అంతేకాదు, ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నందున... రాజకీయ కార్యక్రమాలతో తాను బిజీగా ఉన్నానని, యూనివర్సిటీ స్నాతకోత్సవానికి తాను హాజరుకాలేకపోతున్నానని లేఖలో తెలిపారు.

# జనసేనతో పొత్తుపై క్లారిటీ ఇచ్చిన దగ్గుబాటి పురంధేశ్వరి

ఏపీలో జనసేనతో పొత్తు ఉంటుందా? లేదా? అన్న విషయంపై ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికి జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. బీజేపీతోనే ఉన్నామని జనసేన కూడా చెప్పిందని గుర్తు చేశారు. నిన్న మొన్న కార్యకర్తలతో మాట్లాడి పొత్తులపై అభిప్రాయాలను సేకరించామని తెలిపారు అభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత ఆ నివేదికను హైకమాండ్‌కు పంపిస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పొత్తులపై తుది నిర్ణయం అధిష్ఠానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇది ఎన్నికలకు ఒక నెల ముందు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.




# ఎస్మా ప్రయోగం దారుణం: లోకేశ్

అమరావతి,జనవరి6(మరో ఉదయం):




తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 26 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జీవో నెం.2ను తక్షణమే ఉపసంహరించుకోవాలని.. అంగన్వాడీల ఉద్యమానికి టిడిపి పూర్తి మద్దతిస్తుందని చెప్పారు. అమ్మనే గెంటేసిన వ్యక్తికి అంగన్వాడీల విలువ ఏం తెలుసని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన చేయడం కూడా నేరమేనా? అని ప్రశ్నించారు. జగన్ అహంకారానికి, అంగన్వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో అంతిమంగా ఉద్యోగులే విజయం సాధిస్తారని అన్నారు.

# హైదరాబాద్‌లో ఈ-ఫార్ముల రేస్ రద్దు

**రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన నిర్వాహకులు**

**కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిదర్శనమన్న కెటిఆర్**

హైదరాబాద్,జనవరి6(మరో ఉదయం):



హైదరాబాద్ వేదికగా జరగాల్సిన ఫార్ములా ఈ-రేస్ రద్దయ్యింది. ఈ-రేస్ సీజన్-10 నాలుగో రౌండ్ ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో జరగనుండగా నిర్వహాకులు రద్దు చేస్తున్నట్టు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 10న జరగాల్సిన ఫార్ములా - ఈ రేస్‌ను రద్దు చేయడం జరిగింది. ఎఫ్ఐఏ ఈ నిర్ణయం వెల్లడించింది. ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. గతంలో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘనపై మున్సిపల్ శాఖకు నోటీస్ ఇస్తామని ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులు పేర్కొన్నారు.ఫార్ములా రేసింగ్‌పై నిర్వాహకులు స్పందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ శాఖ హోస్ట్ సిటీ ఒప్పందాన్ని ఉల్లంఘించిం దన్నారు. గతేడాది అక్టోబర్ 30న చేసుకున్న ఒప్పందాన్ని మున్సిపల్ శాఖ ఉల్లంఘించిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హోస్ట్ సిటీ అగ్రిమెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఫ్ఈవో తెలిపారు. అలాగే, ఫార్ములా రేసింగ్‌ను హైదరాబాద్‌కి బదులుగా హాంకుక్ మెక్సికో సిటీలో నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఫార్ములా రేస్ రద్దు చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీరియస్ కామెంట్స్ చేశారు. ఫార్ములా రేసింగ్ రద్దుపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయం. హైదరాబాద్ ఈ-ప్రిక్స్ వంటి ఈవెంట్‌లు ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరం, భారత్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతాయని సూచించారు. చాలా మంది ఈ రేసింగ్ చూడటానికి ఆసక్తి చూపారు. ఇప్పుడు మళ్లీ ఫిబ్రవరిలో జరగాల్సిన ఈ-రేసింగ్‌పై తెలంగాణ ప్రజలు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం సరైంది కాదు. భారతదేశానికి మొదటిసారిగా ఫార్ములా ఈ-ప్రిక్స్‌ని తీసుకురావడానికి మేము చాలా కృషి, సమయాన్ని వెచ్చించాము. ఇలాంటి చర్యలు నష్టం కలిగిస్తాయి అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బజ్‌వర్డ్‌గా మారిన ప్రపంచంలో హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా మార్చడానికి ఎంతో కష్టపడ్డామన్నారు. ఈవీ ఔత్సాహికులు, తయారీదారులు స్టార్టప్‌లను ఆకర్షిస్తూ ఒక వారం పాటు ఈవీ సమ్మిట్‌ను నిర్వహించడానికి కేసీఆర్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్‌ను ఉపయోగించుకుందని వెల్లడించారు. ఫిబ్రవరిలో జరగాల్సిన ఈ-రేసింగ్ కోసం తెలంగాణ ప్రజలు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేసింగ్ రద్దు చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి చర్యలు చాలా నష్టం కలిగిస్తాయంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు.

రేవంత్ రెడ్డి నివాసానికి షర్మిల...
అట్లూరి ప్రియతో షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహం
ఈ నెల 18న నిశ్చితార్థం...
ఫిబ్రవరి 17న వివాహం
రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పెళ్లి పత్రికను అందించిన షర్మిల
జనవరి6(మరో ఉదయం)
ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి... తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసిన షర్మిల... తన తనయుడు రాజారెడ్డి ఎంగేజ్‌మెంట్, వివాహానికి ఆహ్వా నించారు. ఈ మేరకు ఆమె పెళ్లి పత్రికను ముఖ్య మంత్రికి అందించారు. ఈ నెల 18న అట్లూరి ప్రియతో షర్మిల తనయుడి నిశ్చితార్థం... ఫిబ్రవరి 17వ తేదీన వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో షర్మిల పలువురికి వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి ఆహ్వాన పత్రికను ఉంచి.. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పత్రికను అందించారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## పట్టువదలని విక్రమార్కుడిలా.... రేవంత్ పరుగులు !

అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తాం.. ఉడికిందో లేదో తెలిసిపోతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నెలరోజులు పూర్తి చేసుకుంటోంది. నాయకుడంటే ఎలా ఉండాలో మెల్లగా అలవాటు చేస్తున్నారు. దర్పం, డాంబికం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న తపనతో పనిచేస్తున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. సరిగ్గా డిసెంబర్7న ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నెలరోజుల్లో చేసిన..చేస్తున్న..చేయబోతున్న పనులు.. వ్యవహరిస్తున్న తీరు..శ్రమిస్తున్న తీరు చూశాక, ప్రజల్లో ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన వారిలో భరోసా కలిగింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మెల్లగా నెరవేర్చే ప్రయత్నం చేస్తున్న తీరును అభినందించాల్సిందే. ఎక్కడా భేషజాలకు పోకుండా రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఢిల్లీ పర్యటనలో కావచ్చు..హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో కావచ్చు..తనతోటి సహచర మంత్రులకు విలువను ఇస్తున్నారు. తానే సర్వం అనే డాంబికాలు ప్రకటించడం లేదు. తొలిసారి ఢిల్లీ వెళ్లినప్పుడు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతుంటే సింపుల్‌గా వింటూ కూర్చున్నారు. తరవాత ఉత్తమ్ కుమార్ రెడ్డితోనూ ఢిల్లీ వెళ్లినప్పుడు ఇలాగే వ్యవహరించారు. కేంద్రమంత్రులను కలిశాక ఉత్తమ్ మాట్లాడు తుంటే సిఎంగా ఉండీ రేంవత్ రెడ్డి పక్కన కామ్‌గా ఉన్నారు. నిజానికి నాయకత్వం అంటే ఇలాగే ఉండాలి. పక్కన వారు చెప్పేది వినాలి. తరవాత ఏదైనా ఉంటే వారిలో వారు మాట్లాడుకోవాలి. నడత లోనూ, నడకలోనూ, తోటివారితో ఉన్నప్పుడు సింపుల్‌గా ఉన్నంత మాత్రాన మన గౌరవానికి వచ్చే భంగం ఏదీ ఉండదు. అహంకారంతో కూడిన అధికారం ఎప్పుడూ ముప్పు తెచ్చి పెడుతుంది. కోటరీని ఏర్పాటు చేసుకుని వారి భజనలకు పొంగిపోతే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియదు. ఎంత హుందాగా, సింపుల్‌గా ఉంటే అది పదవికి, దానిని నిర్వహిస్తున్న వారికి గౌరవం ఇనుమడించేలా చేస్తుంది. ఇప్పుడు రేవంత్ కూడా అదే చేస్తున్నారు. అనేక అంశాల్లో చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ఉద్యోగాల భర్తీపై తన చిత్తశుద్ధిని ప్రకటించారు. యూపిపిఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పటిష్టతపై దృష్టి సారించారు. కమిషన్‌ను రాజకీయ చట్రం నుంచి విముక్తం చేసేందుకు సిద్దం అయ్యారు. అలాగే 2లక్షల ఉద్యోగాల భర్తీని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెప్పారు. మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసేసిన స్కూళ్లను పునరుద్దరించాలని ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ధరణిపైనా దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆరా తీస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే..అనేక సమస్యలపై బహుముఖ పోరు సాగుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా తెలంగాణ అప్పులకుప్పగా మారింది. ఓ వైపు అప్పులను తీర్చగలగాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చ గలగాలి. ఈ రెండు లక్ష్యాలతో రేవంత్ ప్రయాణం సాగుతోంది. ఆర్భాటాలకూ,భేషజాలకూ దూరంగా ఉంటూ..ప్రజల్లో కలిసిపోతూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజాభవన్‌ను ప్రజల దగ్గరకు చేర్చారు. సమస్యలు వినే ప్రభుత్వం వచ్చిందన్న భరోసా కల్పించారు. ప్రగతి భవన్‌కు ముందు ఉన్న ఇనుప కంచెలను పగలగొట్టించి, దాన్ని ప్రజాభవన్‌గా ప్రకటించారు. ప్రగతి భవన్ ప్రజలకు దూరంగా ఉందనే విషయాన్ని తన ఎన్నికల ప్రచార సభలలో పదేపదే చెబుతూ వచ్చినందున..దానిని ప్రజలకు చేరువ చేస్తామన్న హామీని నెరవేర్చుకున్నారు. ఇకపోతే అప్పులపై దృష్టి సారించారు. అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రాల ద్వారా ఉన్న అప్పులను, ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందుంచారు. మీరు సూచనలు

సలహాలు ఇచ్చి, ముందుకు నడవడానికి సహకరించాలని విపక్షాన్ని కోరారు. అయితే అంత సులువుగా వారు ముందుకు రాలేదు. రారుకూడా. రాళ్లను పోగేసి విసరడానికి సిద్దంగా ఉన్నవారు..తమ తప్పులను అంగీకరించడానికి కూడా సిద్దంగా లేరని చెప్పారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి. అందుకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కేంద్రాన్ని కలసి పరిస్థితిని వివరించారు. రావాల్సిన నిధులను ఇవ్వాలని కోరారు. ఆదుకోవాలని అర్థించారు. ఢిల్లీలో ఉమ్మడి ఎపి భవన్ సమస్యను పరిష్కరించే చర్యలకు ఉపక్రమించారు. త్వరలోనే నవ్య తెలంగాణ భవన్ నిర్మాణం చేపడ తామని ప్రకటించారు. పాత అసెంబ్లీలో మండలి సమావేశాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ముందు ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన కంచెలను తొలగించారు. ఇకపోతే అన్నింటికి మించి మెట్రోను విస్తరించే పథకంపై అధ్యయనం చేయడం. శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగింపుతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. అవుటర్ రింగు రోడ్డు, రీజనల్ రింగు రోడ్డు మధ్య ఫార్మా సిటీని విడతల వారీగా జీరో కాలుష్యంతో క్లస్టర్లు గా ఏర్పాటు చేస్తామని అన్నారు. పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనవాళ్లంటూ ఎవరూ ఉండరనీ, పార్టీ కోసం కష్టపడ్డవారిని గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పేశారు. దీనిద్వారా పదవుల భర్తీలో అర్హులకే అవకాశం అని చెప్పారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జీతాలు, పెన్షన్లు సకాలంలో ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దీనిని సమీక్షించిన సిఎం రేవంత్ ముందుగా జీతాలు సకాలంలో పడేలా చేయాలనుకున్నారు. సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు,పెన్షనర్లు ఇబ్బంది పడకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే నెలరోజుల్లో ఎన్నో పనులు జరిగాయి. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిం చేందుకు యంత్రాంగం సిద్దం అవుతోంది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనా జరుగుతుంది. రాజకీయమంటే ప్రజలకు సేవచేయడం అన్న సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న రేవంతం రెడ్డి అనతి కాలంలోనే ప్రజల్లో పేరు తెచ్చుకుని సమర్థ ముఖ్యమంత్రిగా సుస్థిర స్థానం సంపాదిస్తారనడంలో సందేహం లేదు. నెలబాలుడు దినదిన పరవర్ధమానంగా ప్రజాభిమానిగా ఎదగాలని కోరుకుందాం.

మొదటిపేజీ తరువాయి

# మూసీపరివాహకంలో మెట్రో అభివృద్ది

హైదరాబాద్ చుట్టూ నాలుగువైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ డంప్ యార్డులతో ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికంతటికి జవహర్‌నగర్‌లో ఒకే డంప్ యార్డు ఉన్నారు. ప్రతిరోజు సుమారు 8వేల టన్నుల చెత్తను జవహర్‌నగర్ డంప్ యార్డుకు చేరవేయడం జరుగుతున్నది. డంప్‌యార్డ్‌తో వాయు కాలుష్యం, చెడువాసన వంటి వాటితో చుట్టుపక్కల ఉండే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కాలుష్యాన్ని తగ్గించే విధంగా సిటీకి దూరంగా గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంప్ యార్డు సైట్‌లను పరిశీలించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. చెత్త ద్వారా 15మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, ఇందుకుకు టీఎస్ఎస్పీడీసీఎల్‌తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చెత్తను సాధ్యమైనంత వరకు రీసైకిల్ చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారం అందిస్తామన్నారు.మెట్రో రైల్ సీఐఐ ప్రతినిధుల సమావేశంలో మెట్రో రైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టతను ఇచ్చారు. గతంలో గచ్చిబోలి ? ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్ల మేర ప్రణాళికలు రూపొందించారని, దాంతో సామాన్య జనాలకు పెద్దగా ఉపయోగం లేదన్నారు. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అధికంగా ధనికులు ఉండడంతో వారంతా ఎక్కువగా సొంత వాహనాలు వాడుతున్నారని అన్నారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ-ఫలక్‌నుమా-ఏయిర్ పోర్టు రూట్, ఎల్బీనగర్ నుంచి ఎయిర్ పోర్టు రూట్‌ను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళ్తుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి సెండాఫ్ ఇస్తుంటారని అందుకే ఈ రూట్ చాలా వినియోగకరంగా ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని తొలిదశలో 55 కిలోమీటర్ల మేర మెట్రో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రింగ్ రోడ్ టూ రింగ్ రోడ్ మొత్తం ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం అన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో ఐకానిక్ డిజైన్లలతో అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్‌తో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు.మూసి నది పరీవాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రాత్మక కట్టడాలయిన చార్మినార్, గొల్కొండ, సెవెన్ టూంబ్స్, తారామతి బారాదరి తదితర వాటిని అనసంధానిస్తూ ఒక టూరిజం సర్క్యూట్‌ను రూపొందించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పీపీపీ మోడల్‌లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి సమయం ఆహ్లాదకరంగా గడిపేందుకు సౌకర్యాలు కల్పించేందుకు పరిశీలించాలన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో చెక్ డ్యాములను నిర్మించి వాటర్ ఫౌంటెన్స్, వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయాలన్నారు.్ర ÷వ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకారమందిస్తుందన్నారు.

## వైఎస్సార్ నూతన పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**యాడికి,జనవరి 6 , మరోఉదయం :**

యాడికి పట్టణంలో మండల పరిషత్ సమావేశ భవనం నందుతాడిపత్రి నియోజకవర్గం శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అధ్యక్షతన శనివారం ఘనంగా నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమం పండుగలా ప్రారంభించారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ పెంచిన మొత్తంతో అవ్వాతాతల కళ్లల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, మీ మనవడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పేది లేదని , మాట తప్పకుండా మడమ తిప్పకుండా రూ. 3000 పెంచిన పెన్షన్ అమలు చేస్తూ ఇచ్చిన హామీని అమలు చేయడం జరిగిందని రాబోవు ఎన్నికల్లో మీ మనవడికే ఓటు వేసి మీరు గెలిపించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించే రాజకీయ నాయకుడంటే ఇలా ఉండాలని నిరూపించిన వ్యక్తి సీఎం వైయస్ జగన్ మాత్రమేనని పింఛన్ల పంపిణీలో విప్లవాత్మక మార్పులు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటూ పెన్షన్ మొత్తాన్ని ఏటేటా పెంచుకుంటూ ఈ జనవరి నుంచి రూ.3,000/- చొప్పున ఇచ్చేందుకు జగన్ మోహన్ రెడ్డి తానిచ్చిన మాటను అమలుచేసి చూపించారని రానున్న సర్వత్రిక ఎన్నికలలో జగనన్న వెంటే ప్రతి ఒక్కరు ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






## మద్యం కేసులో విచారణ

### రెండు బాటిళ్లతో వచ్చిన ముకుల్ రోహత్గీ

### బాటిళ్లను చూసి

### చిరునవ్వు నవ్విన సిజెఐ చంద్రచూడ్


**న్యూఢిల్లీ,జనవరి6(మరో ఉదయం):**

భారత అత్యున్నత న్యాయస్థానంలో మద్యం కేసు విచారణ సందర్భంగా ఓ అరుదైన ఘనట జరిగింది. ఓ కేసులో విచారణ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ రెండు మద్యం బాటిళ్లను తీసుకువచ్చి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ముందు పెట్టారు. ఆ బాటిళ్లను చూసి సీజేగా గట్టిగా నవ్వేశారు. ఈ బాటిళ్లను మీరే తెచ్చారా? అంటూ న్యాయవాదిని అడిగారు. దానికి అవునని బదులిచ్చిన న్యాయవాది.. కేసులో సారూప్యతను వివరించడం కోసం వీటిని తీసుకురావడం జరిగిందని వివరించారు. విచారణ అనంతరం.. బాటిళ్లను తీసుకెళ్లగలరా? అని న్యాయవాది కోరగా.. ఎస్ ప్లీజ్ అంటూ నవ్వుతూ బదులిచ్చారు సీజేఐ. రెండు లిక్కర్ కంపెనీల మధ్య ట్రేడ్ మార్క్ ఉల్లంఘనకు సంబంధించి కేసు నడుస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జేకే ఎంటర్‌ప్రైజెస్ లిక్కర్ కంపెనీ.. తమ కంపెనీకి చెందిన బ్రాండ్స్ '÷-లబెండర్స్ ప్రైడ్', 'ఇంపీరియల్ బ్లూ' పేర్లను కాపీ కొట్టి 'లండన్ ప్రైడ్', 'ఇంపీరియల్ వ్యాట్' పేరుతో మద్యం తయారు చేస్తోందని మరో మద్యం కంపెనీ పెర్నోడ్ రికార్డ్ ఆరోపిస్తోంది. ట్రేడ్ మార్క్, బాటిల్ రూపాన్ని కాపీ కొట్టి నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంది. జేకే ఎంటర్‌ప్రైజెస్‌పై నిషేధం విధించాలని కోరుతూ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. అయితే, పెర్నోడ్ కంపెనీ దాఖలు చేసిన ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. దీంతో పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. పెర్నోడ్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. రెండు కంపెనీలకు చెందిన ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని ధర్మాసనాకి విజ్ఞప్తి చేశారు. సీజేఐ అనుమతించడంతో.. వెంటనే రెండు మద్యం బాటిళ్లను బెంచ్ ముందు ఉంచి వాదనలు వినిపించారు. అయితే, సుప్రీంకోర్టులో బెంచ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ చూసిన సీజేఐ చంద్రచూడ్ గట్టిగా నవ్వారు. 'ఈ బాటిల్స్ మీతోపాటు తీసుకువచ్చారా?' అని న్యాయవాది ముకుల్ రోహత్గీని అడిగారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎంపీపీ ఉమాదేవి, బొంబాయి

**యాడికి , జనవరి 6, మరో ఉదయం :**

యాడికి పట్టణంలోని కళ్యాణ మండపంలో రూపునేని హరిత, మాదినేని పునీత్ కుమార్ ల నిక్షితార్ధ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపిపి ఉమాదేవి శనివారం హాజరైనారు. నూతన వధూవరులను ఆశీర్వదించి,బహూమతిని అందచేశారు. ఈయనతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ,జనవరి 6, మరో ఉదయం :**

యాడికి పట్టణంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం చేశారు. ధర్మవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా జానపాటి మోహన్ ఎన్నికైన సందర్భంగా స్నేహితులు సోమశేఖర్, రంగన్న వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో దాతలు,వృద్దులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన , ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

**యాడికి ,జనవరి 6, మరో ఉదయం :**

మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో గడ్డివాము బాధితులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ,నాయకులు శనివారం పరామర్శించారు. గొల్ల లక్ష్మయ్యా, పుల్లారెడ్డి లకు చెందిన 4 గడ్డి వాములు ప్రమాదవశాత్తు కాలిపోవటం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి చింతలాయపల్లి గ్రామం చేరుకుని బాధిత రైతులు లక్ష్మయ్యా, పుల్లారెడ్డిలను పరామర్శించి, వారికి రు.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.ఈయనతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





మరో ఉదయం

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమైనచర్య

**రాయదుర్గం ,జనవరి 6,మరో ఉదయం :**

రాష్ట్రంలో ప్రభుత్వం పూర్తిగా చతికిల పడిందని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల ట్రాన్స్‌ఫర్‌లు వింతగా కనిపిస్తున్నాయన్నారు.ఓ చోట ఫెయిల్ అయిన వారిని మరో నియోజకవర్గంలో ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారన్నారు. సీఎంగా జగన్ ఫెయిల్ అయ్యాడన్నారు. తాడేపల్లి నుంచి ఫోన్ వస్తే ఎమ్మెల్యే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం శిశు పాలుడు లాగా తప్పులు చేశారని కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఓ నియంతలా తయారై వ్యవస్థలను భ్రష్టు పట్టించి రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశారన్నారు...కాపు రామచంద్రా రెడ్డి జగన్ తన గొంతు కోశారు అంటున్నారని.. నాలుగున్నర ఏళ్లుగా ప్రజల గొంతు కూడా కోశారన్నారు. రాజకీయనాయకులుగా వీళ్ళు అర్హులు కాదన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. వైసీపీ లో ఉన్న బీసీ నేతలు... గౌరవంగా ఉండాలి అనుకున్న వారు టీడీపీలోకి రావాలని కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఉద్యోగులను దారుణంగా హింసిస్తున్నారన్నారు. టీడీపీ సహా అన్ని పార్టీల మద్దతు వారికి ఉందన్నారు. అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లో వారి సమస్యలు పరిష్కరిస్తామని కాల్వ శ్రీనివాసులు తెలిపారు.



# వైఎస్ఆర్సిపి లింగాయత్ సామాజిక వర్గాన్ని గుర్తించలేదు

**రాయదుర్గం , జనవరి 6, మరో ఉదయం.**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు అనంతపూర్ టవర్ క్లాక్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరశైవ సామాజిక వర్గానికి చెందిన ఒకే ఒక్క ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి గారికి %మీాా% టికెట్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని నిరసన తెలిపారు రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘం ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు లింగాయతులను బిసిడిలో చేర్చారు ఆయనకు మేము రుణపడి ఉన్నాము 175 ఎమ్మెల్యే లలో మా సామాజిక వర్గంలో ఉన్న ఒకే ఒక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి గారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం ఈ రాష్ట్రంలో వీరశైవ సామాజిక వర్గాన్ని గుర్తించకపోవడమే.. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ప్రభుత్వాన్ని ఏర్పరిచే స్థాయిలో ఉన్నాము ఏ పార్టీ అయినా సరే మా సామాజిక వర్గాన్ని గుర్తించాలని .. రాష్ట్రంలో ఎనిమిది లక్షలు ఓటర్లు ఉన్నాము అత్యధికంగా రాయదుర్గం నియోజకవర్గం లో 32వేల ఓటర్లు ఉన్నారని.. ఇండిపెండెంట్గా అయినా నిలబడి రాష్ట్రం మొత్తం మా సత్తా ఏంటో చూపుతామని అని అన్నారు ఈ కార్యక్రమంలో కరి వీరప్ప పనిద్రా తిప్పేస్వామి బసవరాజు గంగన్న పాల్గొన్నారు.



# రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం

**రాయదుర్గం , జనవరి 6 , మరో ఉదయం**

రాష్ట్రంలో రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన కూటమి రాజకీయ ప్రభంజనాన్ని సృష్టించబోతోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సొల్లాపురం వైసీపీ ఎంపీటీసీ కేశవ రెడ్డిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దశాబ్దాల కాలంగా సొల్లాపురం గ్రామంలో కాంగ్రెస్, వైసీపీలో పనిచేసిన నలభై మంది కార్యకర్తలు కేశవరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సురక్షితంగా, అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2014–19 మధ్యకాలంలో రూ. 4500 కోట్ల నిధులిచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు నాయుడు కారకుడయ్యారన్నారు. విద్య సంస్థల ఏర్పాటుతో పాటు వ్యవసాయ రంగానికి సాగునీటి వనరులు పెంపొందించడానికి ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. తమ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి, రాయదుర్గం భావి తరాలకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించడానికి ప్రతి ఒక్కరూ టీడీపీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జి ఆనంద్ రాజు, రాష్ట్ర వాల్మీకి సాధికారిత డైరెక్టర్ సుదర్శన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శేషప్ప, మల్లికార్జున్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, రవీంద్ర రెడ్డి, తిమ్మరెడ్డి, రంగారెడ్డి, కేశవ రెడ్డి, సాగర్ రెడ్డి, విజయ్, జయరామ్, రమేష్ ఉసేనప్ప, అల్లబకష్,అంజి, లాలుస్వామి, రామాంజినేయులు, బలు, చిక్కన్న, రామప్ప, నవీన్, రాము, లాలుస్వామి, ఉలిగప్ప, నరసింహులు,గురుస్వామి, తిప్పేస్వామి, భం శంకర్, నాగరాజు, %వీ%.భం శంకర్, కృష్ణ, మధు, మానిక్య, ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.

## మంత్రి జూపల్లి కృష్ణారావు.





**కామారెడ్డి జనవరి 6 మరో ఉదయం.**

పదేళ్ల పాలనలో గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు లేవు, అభివృద్ధి శూన్యం ఎల్లారం తాండాకు ఇప్పటి వరకు ఎమ్మెల్యే,ఎంపీ వచ్చినా దాఖలాలు లేవు రెవెన్యూ శివారు లేదు, గూగుల్ మ్యాప్ లో ఈ తాండా పేరే లేదని అంటున్నారు ఇదీ బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి ఇవ్వన్ని చూసే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాము ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా %ా% ప్రజల వద్దకు ప్రజా పాలన తెచ్చాం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రెండు హామీలను అమలు చేశారు ఆరు గ్యారంటీల అమలుకే ప్రజా పాలనలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం దశల వారీగా మిగితా హామీలను అమలు చేస్తాం జుక్కల్ నియోజకవర్గం బీచ్కుందా మండలం ఎల్లారం తండాలో ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తులు స్వీకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కౌలాస్ కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి అంతకుముందు చారిత్రాత్మక కౌలాస్ కోటను జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. దీనిపై ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌలాస్ కోట అభివృద్ధిపై త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# చరిత్రక కౌలస్ కోటకు నిధులు

## మంజూరుకు మంత్రి ఆమోదం.

**కామారెడ్డి జనవరి 6 మరో ఉదయం..**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం లోని కౌలాస్ గ్రామ శివారు ఉన్న చారిత్రక కోట కౌలాస్ కోటకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర పర్యాటక %ఆ% ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్, కామా రెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తో కలిసి కౌళాస్ కోటను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలాస్ కోట ప్రాధాన్యత గురించి జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు.కామారెడ్డి జిల్లా పర్యటన లో బాగంగా రాష్ట్ర పర్యాటక %ఆ%ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాకు రాగా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్, జిల్లా కలెక్టర్ జిటేష్ వి పాటిల్ నిజాం సాగర్ మండలం నర్సింగ్ రావ్ పల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. కౌలాస్ గ్రామానికి మంత్రి చేరుకోగానే గ్రామ శివారులో గల కౌలాస్ కోటను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్ తో కలిసి పరిశీలించారు. ఎంతో చరిత్ర గల ఈ కోటను పాలకులు పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరిందనీ, కోట వారసులు అనూప్ కుమార్ సింగ్, జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. ప్రస్తుతం కోట లోకి వెళ్లేందుకు వాగు పై వంతెన నిర్మాణం చేయాలని, దీంతో పాటు గానే కోట బాగుకు నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు.



# త్వరలోనే ప్రజల్లోకి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

## ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు కోలుకున్నాక ఇక జిల్లాల పర్యటనలు పెద్దపల్లి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు వెల్లడి

**హైదరాబాద్,జనవరి6(మరో ఉదయం):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని అన్నారు. ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతుబంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని అన్నారు. మొన్నటి ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదని అన్నారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం, సత్తా ఏమిటో చూపిద్దామని ' కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ముందు ముందు మంచి రోజులు వస్తాయని అన్నారు



# మద్యం కేసులో విచారణ

## రెండు బాటిళ్లతో వచ్చిన ముకుల్ రోహిత్గీ

## బాటిళ్లను చూసి

## చిరునవ్వు నవ్విన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ,జనవరి6(మరో ఉదయం):**

భారత అత్యున్నత న్యాయస్థానంలో మద్యం కేసు విచారణ సందర్భంగా ఓ అరుదైన ఘనట జరిగింది. ఓ కేసులో విచారణ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ రెండు మద్యం బాటిళ్లను తీసుకువచ్చి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ముందు పెట్టారు. ఆ బాటిళ్లను చూసి సీజేగా గట్టిగా నవ్వేశారు. ఈ బాటిళ్లను మీరే తెచ్చారా? అంటూ న్యాయవాదిని అడిగారు. దానికి అవునని బదులిచ్చిన న్యాయవాది.. కేసులో సారూప్యతను వివరించడం కోసం వీటిని తీసుకురావడం జరిగిందని వివరించారు. విచారణ అనంతరం.. బాటిళ్లను తీసుకెళ్లగలరా? అని న్యాయవాది కోరగా.. ఎస్ ప్లీజ్ అంటూ నవ్వుతూ బదులిచ్చారు సీజేఐ. రెండు లిక్కర్ కంపెనీల మధ్య ట్రేడ్ మార్క్ ఉల్లంఘనకు సంబంధించి కేసు నడుస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జేకే ఎంటర్‌ప్రైజెస్ లిక్కర్ కంపెనీ.. తమ కంపెనీకి చెందిన బ్రాండ్స్ '÷–లబెండర్స్ ప్రైడ్', 'ఇంపీరియల్ బ్లూ' పేర్లను కాపీ కొట్టి 'లండన్ ప్రైడ్', 'ఇంపీరియల్ వ్యాట్' పేరుతో మద్యం తయారు చేస్తోందని మరో మద్యం కంపెనీ పెర్నోడ్ రికార్డ్ ఆరోపిస్తోంది. ట్రేడ్ మార్క్, బాటిల్ రూపాన్ని కాపీ కొట్టి నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంది. జేకే ఎంటర్‌ప్రైజెస్‌పై నిషేధం విధించాలని కోరుతూ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. అయితే, పెర్నోడ్ కంపెనీ దాఖలు చేసిన ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. దీంతో పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. పెర్నోడ్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. రెండు కంపెనీలకు చెందిన ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని ధర్మాసనాకి విజ్ఞప్తి చేశారు. సీజేఐ అనుమతించడంతో.. వెంటనే రెండు మద్యం బాటిళ్లను బెంచ్ ముందు ఉంచి వాదనలు వినిపించారు. అయితే, సుప్రీంకోర్టులో బెంచ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ చూసిన సీజేఐ చంద్రచూడ్ గట్టిగా నవ్వారు. 'ఈ బాటిల్స్ మీతోపాటు తీసుకువచ్చారా?' అని న్యాయవాది ముకుల్ రోహత్గీని అడిగారు. అవునని చెప్పిన ఆయన.. రెండు ఉత్పత్తుల మధ్య సారూప్యతను చూపించడానికి వాటిని తీసుకువచ్చినట్లు వివరించారు. ఈ కేసులో ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన ఎలా జరిగిందనే విషయాన్ని కోర్టుకు స్పష్టంగా వివరించారు రోహత్గీ.వాదనలు విన్న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం.. మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. కాగా, విచారణ అనంతరం ఈ బాటిల్స్ తీసుకెళతారా? అని సీజేఐ చంద్రచూడ్‌ను సీనియర్ న్యాయవాది ముకుల్ సరదాగా అడిగారు. దీనికి స్పందించిన సీజేఐ 'ఎస్ ప్లీజ్' అని నవ్వుతూ బదులిచ్చారు.

# సినిమా వార్తలు

## గీతాంజలి మళ్లీ వచ్చింది.. ఫస్ట్ లుక్ విడుదల



టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహి స్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయా ల్సిందే. ఎంవీవీ సిని మాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కారొ ప్రేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెర కెక్కి స్తుండగా.. ప్రవీణ్ లక్క రాజు సంగీతం అంది స్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయ నున్నట్లు మేకర్స్ వెల్లడించారు.





## సంక్రాంతి చుట్టూ సాగే కథ

### నా సామిరంగా కథపై అప్పుడే ఊహాగానాలు



నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఆషిక రంగనాథ్, రుస్కర్ ధిల్లాన్, మిర్న కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుస్తున్నారు. ఈ సినిమాకి సుమారు రూ. 45 కోట్ల వరకు అయిందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతికి విడుదల చెయ్యాలని అనుకొని, విడుదల చేస్తున్నారు. ఎందుకు ఈ సినిమా సంక్రాంతికి విడుదలవ్వాలని ఈ చిత్ర నిర్వాహకులు పట్టు పట్టారు అంటే, ఈ సినిమా కథా నేపథ్యం అటువంటిది అని అంటున్నారు. ఇకపోతే ఈ సినిమా కథ కొంచెం లీకయింది. ఈ సినిమా కథ మొత్తం మూడు రోజుల్లో జరిగే కథ అని అంటున్నారు. మధ్యలో ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు తప్పితే ఈ సినిమా కథ భోగి నాడు మొదలై కనుమ నాడు ముగుస్తుంది అని అంటున్నారు. అందుకే ఇది సంక్రాంతి పండగ నేపథ్యం వున్న కథ అని అందుకే సంక్రాంతికి విడుదలైతేనే బాగుంటుందని చిత్ర నిర్వాహకులు రాత్రి పగలు పని చేసి సినిమాని పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. భోగి నాడు ఏమి జరిగింది, దానివల్ల ఎదురయ్యే సంఘటనలు ఏంటి, మళ్ళీ కనుమ నాడు ఈ కథ ఎలా పూర్తయింది అనేదే సినిమా అని అంటున్నారు. ఈ సినిమాకి చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. నాగ్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్, అల్లరి నరేష్ ఇంట్రోను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

## తండేల్ ప్రచార వీడియో విడుదల




నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' సినిమా షూటింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి చందూ మొండేటి దర్శకుడు, ఈ సినిమాని గీత ఆర్ట్స్ బ్యానర్ మీద అల్లు అరవింద్ సమర్పిస్తుండగా బన్నీ వాసు నిర్మిస్తున్నారు. చిత్ర నిర్వాహకులు ఈ సినిమా మొదటి ప్రచార వీడియో విడుదల చేశారు. నాగ చైతన్య సముద్రం మీదకి చేపలు పట్టడానికి వెళితే, తప్పిపోయి పాకిస్తాన్ దేశానికి వెళ్లి అక్కడ సైనికులకు దొరికిపోతాడు. అక్కడ పాకిస్తాన్ జైల్లో నాగ చైతన్య ఉంటే, ఇక్కడ అతని ప్రియురాలు సాయి పల్లవి సముద్రం ఇవతలి ఒడ్డున అతనికోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ ప్రచార చిత్రాలు ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా తీయడమే కాకుండా, అవి ఎంతో ఉన్నతమైన సాంకేతికతని కూడా వాడినట్టుగా స్పషంగా తెలుస్తోంది. ఎందుకంటే నాగ చైతన్య సముద్రంలోకి వెళ్లడం, పాకిస్తాన్ సైనికులకు దొరికిపోవడం ఇవన్నీ ఎంతో హృద్యంగా చిత్రీకరించారు. 'తండేల్' కథ నేపథ్యం శ్రీకాకుళం దగ్గర జరిగిన ఒక కథ ఆధారంగా తీసుకొని నిర్మిస్తున్నారు కాబట్టి, నాగ చైతన్య శ్రీకాకుళం యాస కూడా బాగానే మాట్లాడటం అలవాటు చేసుకున్నాడు. 'దద్దా గుర్తెట్టుకో, ఈపాలి ఏట గురితప్పేదే లేదేస్. ఇక రాజులమ్మ జాతరే' అని మాటతో ప్రారంభం అవుతుంది. దేవి శ్రీ ప్రసాద్ నేపథ్య సంగీతం ఈ చిత్రాలకి మంచి తోడ్పాటు అందించటమే కాకుండా, ఆసక్తికరంగా ఉండేట్టు చేసింది.

## 8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్ విడుదల

### గుంటూరుకారం, హనుమాన్‌లకు గ్లింప్స్ అటాచ్

ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న చిత్రం 'దేవర' చిత్రానికి సంబంధించి పోస్టర్స్ తప్ప వీడియో గ్లింప్స్ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడు గ్లింప్స్‌కు ముహూర్తం కుదిరింది. ఈ నెల 8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను వదలనున్నారు మేకర్స్. ఇదే తరుణంలో మరో గుడ్‌న్యూస్ చెప్పింది చిత్ర బృందం. ఆ చిత్రం ఆడియో హక్కుల్ని బాలీవుడ్ దిగ్గజ మ్యూజిక్ సంస్థ టీ-సిరీస్ సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని టీ సిరీస్ సంస్థ ట్వీట్ చేసింది. 'దేవర సినిమా ఆడియో రైట్స్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉంది. కొరటాల శివ విజన్, అనిరుద్ధ్ మాస్టరింగ్ మ్యూజిక్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తుంది అనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. అయితే భారీ మొత్తంలో చెల్లించి ఈ హక్కుల్ని తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 8న దేవర గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెబుతు ఓ పోస్టర్ విడుదల చేసింది. దీంతో ఫ్యాన్స్ అంతా ఈ గ్లింప్స్‌ను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించి మరో వార్త కూడా వైరల్ అవుతోంది. గ్లింప్స్‌ను వెండితెరపై చూసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా 12న 'గుంటూరు కారం', 'హనుమాన్' సినిమాలు థియేటర్‌లో సందడి చేయనున్నాయి. 'హనుమాన్' సినిమాకి 'దేవర' గ్లింప్స్‌ను అటాచ్ చేయనున్నారట. 'హనుమాన్' మూవీ చూడడం కోసం థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుడికి 'దేవర' గ్లింప్స్ డబుల్ ట్రీట్ ఇవ్వనుంది. ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'జనతా గ్యారేజ్' సూపర్ హిట్ అయింది. తదుపరి శివ తీసిన 'ఆచార్య'తో మొదటి ఫ్లాప్ అందుకున్నారు. అందుకే విజయబాటలో పడాలని తన ఆశలన్నీ 'దేవర'పైనే పెట్టుకున్నారు కొరటాల శివ. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తోంది. సైఫ్ అలీఖాన ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అనిరుద్ధ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం మొదటి భాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.




Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com